మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శుక్రవారం | 18-07-2025 | సంపుటి : 14 | సంచిక :42 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Friday | 18-07-2025 | Volume :14 | Issue:42 | Pages:8 | Cost : 3 |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066




## వచ్చే ఏడాదిలోపు నిరుద్యోగులకు కొలువుల జాతర

సూర్యాపేట, జులై 17: తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు రేవంత్ సర్కార్ మరో గుడ్‌న్యూస్ చెప్పింది. వచ్చే ఏడాది కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా లక్ష ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తద్వారా లక్ష మంది నిరుద్యోగుల కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించేలా ఉజ్వల భవిష్యత్తును అందిస్తామని ప్రకటించారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయకుండా పెండింగ్‌లో పెట్టారు అని అన్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 60 వేల మందికి ఉద్యోగ నియామకపత్రాలు అందించినట్లు గుర్తు చేశారు. తమ ప్రభుత్వం రెండున్నరేళ్లు పూర్తి చేసుకునేలోగా రాష్ట్రంలో మొత్తం లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఈ వేదికపై నుంచి మాటిస్తున్నానంటూ సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.జులై 24 నుంచి ఎస్ఎస్‌సీ సెలక్షన్ పోస్ట్ ఫేజ్-%శ×××% పరీక్షలు.. త్వరలో అడ్మిట్ కార్డులు విడుదల కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని వివిధ విభాగాలు, శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీరికి స్టాఫ్ సెలక్షన్ కమీషన్ సెలక్షన్ పోస్ట్ ఫేజ్-%శ×××% పరీక్షలు జులై 24 నుంచి నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు సంబంధించిన సిటీ ఇంటిమేషన్ స్లిప్పులను కమిషన్ విడుదల చేసింది. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. త్వరలోనే ఈ పరీక్షలకు సంబంధించిన అడ్మిట్ కార్డులను కూడా విడుదల చేయనుంది. కాగా జులై 24, 25, 26, 28, 29, 30, 31, ఆగస్టు 1వ తేదీల్లో ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే. దివ్యాంగ అభ్యర్థులు స్వంతంగా స్క్రైబ్ అభ్యర్థులను ఎంపిక చేసుకోవచ్చు. వారి వివరాలను జులై 20వ తేదీలోపు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అడ్మిట్ కార్డ్, స్క్రైబ్ ఎంట్రీ పాస్ పరీక్ష తేదీకి 4 రోజుల ముందు జారీ చేస్తారు.

ఈ నోటిఫికేషన్ కింద అప్పర్ డివిజన్ క్లర్క్, డిప్యూటీ రేంజర్, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్, అసిస్టెంట్ ప్రోగ్రామర్, ఫీల్డ్‌మ్యాన్, సీనియర్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ డేటా ప్రాసెసింగ్ అసిస్టెంట్, లాబొరేటరీ అసిస్టెంట్ తదితర 2,423 పోస్టులను కమిషన్ భర్త చేయనుంది.

## హైకోర్టులో సీఎం కి ఊరట.



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. గచ్చిబౌలి పీఎస్‌లో గతంలో ఆయనపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును హైకోర్టు కొట్టివేసింది. 2016లో సొసైటీ స్థలాన్ని ఆక్రమించేందుకు రేవంత్ రెడ్డి అతని సోదురు ప్రయత్నించారని పెద్దిరాజు అనే వ్యక్తి గచ్చిబౌలి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. పెద్దిరాజు ఫిర్యాదును పరిగనణలోకి తీసుకున్న గచ్చిబౌలి పోలీసులు నాడు రేవంత్ రెడ్డి, అతని సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మయ్యలపై ఎస్సీ, ఎస్టీ నిర్బంధ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు. అయతే ఈ కేసును కొట్టివేయాలంటూ 2020లో రేవంత్ రెడ్డి

2లో

## బండి సంజయ్‌కి మరోసారి సిట్ నోటీసులు

### విచారణ కు సమయం ఇవ్వాలని కోరిన పోలీసులు

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. అమెరికా నుంచి ప్రభాకర్ రావు రాక తరువాత ఈ కేసు విచారణలో సిట్ మరింత దూకుడుగా ముందుకు సాగుతోంది. విచారణలో భాగంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి సిట్ మరోసారి నోటీసులు పంపింది. విచారణకు సమయం ఇవ్వాలని సిట్ అధికారులు నోటీసుల్లో కోరారు. దీంతో ఈనెల 24న విచారణకు బండి సంజయ్ సంసిద్ధత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లోని లేక్ వ్యూ గెస్ట్ హౌస్ లో బండి సంజయ్‌ని సిట్ అధికారులు విచారించనున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఓ వైపు అధికారుల పాత్ర ఏ మేరకు ఉందనే అంశంపై ఆరా తీస్తూనే.. అప్పట్లో ఫోన్ ట్యాపింగ్‌కు గురైన వారి నుంచి వాంగ్మూలాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ఇప్పటికే టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కూడా సిట్ విచారణకు సాక్షిగా హాజరై వాంగ్మూలం అందించారు. ఈ క్రమంలో బండి సంజయ్ వాంగ్మూలాన్ని సైతం అధికారులు రికార్డ్ చేయనున్నారు. బీఆర్ఎస్ హయాంలో వందల సంఖ్యలో కాంగ్రెస్ నేతల ఫోన్లను ట్యాప్ చేశారని,



ఫోన్ ట్యాపింగ్ కారణంగా తాము రాజకీయంగానూ నష్టపోయాయని.. గెలవాల్సిన కొన్ని సీట్లలో ఓడిపోయామనేది రాజకీయ నాయకుల వాదన. మరో కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా ఇదే రకమైన వాదన వినిపించారు. కాంగ్రెస్ కంటే బీజేపీ నేతల ఫోన్లనే ఎక్కువగా ట్యాపింగ్ చేశారని ఆయన గతంలో ఆరోపించారు. త్వరలోనే సిట్ ముందుకు హాజరై వాంగ్మూలం ఇస్తానన్నారు. కేసును సీబీఐకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి హెూదాలో ఉన్న బండి సంజయ్ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక ఉద్యమాలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. బీజేపీ కార్యక్రమాలను భగ్నం చేసేందుకు తనతో పాటు కుటుంబ సభ్యుల, వ్యక్తిగత సిబ్బంది ఫోన్లను నాటి ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందని బండి సంజయ్ గతంలో ఆరోపించారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో బండి సంజయ్‌ను సాక్షిగా విచారించే అవకాశం ఉంది. బండి సంజయ్ వాంగ్మూలం ఈ కేసులో కీలకంగా మారే అవకాశం ఉంది. దీనిపై ఆయన ఏమి చెబుతారు, దర్యాప్తుకు ఏవిధంగా సహకరిస్తారు అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ ఆర్డినెన్స్ సరైనదే

### బీఆర్ఎస్ వాళ్లు నా దారికి రావాల్సిందే

ఎమ్మెల్సీ కవిత చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ ఆర్డినెన్స్ సరైనదేనని వెనకేసుకొచ్చారు. ఆర్డినెన్స్ వద్దని బీఆర్ఎస్ నేతలు చెప్పడం తప్పు అంటూ సొంత పార్టీనే విమర్శించారు కవిత. నిపుణులతో చర్చించాకే ఆర్డినెన్స్‌కు మద్దతిచ్చానని చెప్పారు కవిత. %దీ=ూ% వాళ్లు నా దారికి రావాల్సిందేనని అన్నారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బీఆర్ఎస్ స్పందించలేదుని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని పార్టీ విజ్ఞతకే వదిలేస్తున్నానని కవిత అన్నారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్.. కొన్ని రోజులుగా తెలంగాణ రాజకీయాన్ని షేక్ చేస్తోన్న అంశమిది. పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు హైకోర్టు విధించిన గడువు దగ్గర పడుతుండటంతో.. ఆర్డినెన్స్ ద్వారా చట్టసవరణ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.రిజర్వేషన్ల ఫైలును న్యాయశాఖ ఆమోదించిన తర్వాత.. మంత్రి, సీఎం ఆమోదంతో రాజ్‌భవన్‌కు ముసాయిదాను పంపించింది తెలంగాణ ప్రభుత్వం. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 క్లాజ్-ఎ ప్రకారం స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు ఉండాలి. అందులో 50శాతానికి మించకుండా అనే వాక్యాన్ని తొలగించి.. చట్టాన్ని సవరిస్తే రిజర్వేషన్ల అమలుకు ఎలాంటి చిక్కులు ఉండవని ప్రభుత్వం భావిస్తోంది. ఆర్డినెన్స్ ముసాయిదాను గవర్నర్ ఆమోదిస్తే చట్టసవరణ అమల్లోకి రానుంది. దీనికి అనుగుణంగా డెడికేటెడ్ కమిషన్.. స్థానిక సంస్థలకు రిజర్వేషన్లను సిఫార్సు చేయనుంది. వాటి ఆధారంగా



ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపనుంది. అయితే.. గవర్నర్ ఆమోదిస్తారా.. లేదా.. అనేది ఉత్కంఠగా మారింది.

## తెలంగాణలోని ఈ జిల్లాలకు రెయిన్ అలెర్ట్

తెలంగాణలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. గురువారం నల్గొండ, సూర్యాపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు-మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. శుక్రవారం మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్ధిపేట జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదవుతాయని పేర్కొంది. గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది.తెలంగాణలో వర్షాకాలం సాగు మొదలైనప్పటికీ.. వర్షపాతం మాత్రం అనుకున్నంతగా లేకపోవడంతో రైతులు నిరుత్సాహ పరిస్థితుల్లో ఉన్నారు. కొద్ది రోజుల క్రితం

2లో

## చంద్రబాబుకు విగ్రహం కట్టు.. రేవంత్‌పై కేటీఆర్ ఫైర్!



రాజన్న సిరిసిల్ల, జులై 17: సీఎం రేవంత్ రెడ్డి పైమరోసారి విరుచుకుపడ్డారు బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఈరోజు రాజన్న సిరిసిల్లలో పర్యటించిన ఆయన.. మీడియాతో మాట్లాడారు. గోదావరి, కృష్ణా నదిలలో తెలంగాణ హక్కులను తేల్చాలని డిమాండ్ చేశారు. గతంలో కేంద్రానికి ఉత్తరాలు రాసి చంద్రబాబు తెలంగాణలోని ప్రాజెక్టులు అడ్డుకోలేదా అని గుర్తు చేశారు. కాళేశ్వరం కట్టినప్పుడు చంద్రబాబు అడ్డుకున్నారని అన్నారు. తెలంగాణ జలాలు రేవంత్ రెడ్డి అబ్బసొత్తు, తాత జాగీర్ కాదని అన్నారు కేటీఆర్. ఎవరిని అడిగి కమిటీ వేశావ్? అని సీఎంను నిలదీశారు. చంద్రబాబు అడిగితే కమిటీకి ఒప్పుకుంటావా? అని ప్రశ్నించారు. చంద్రబాబుపై ప్రేమ ఉంటే ఇంటి ముందు ఆయన విగ్రహం కట్టుకో అని సీఎంకు చురకలు అంటించారు. తెలంగాణ హక్కులను చంద్రబాబుకు దారదత్తం చేస్తావా? అని నిలదీశారు. తమకు ఆంధ్రా ప్రజలకు వ్యతిరేకం కాదని అన్నారు. ‘కృష్ణా బోర్డును ఏపీకి తరలించడం గొప్ప విషయమా?.. రేవంత్ రెడ్డి నీకు సిగ్గు లేదా.. చంద్రబాబు ఆడించినట్టు ఆడితే.. కేంద్రానికి బుద్ధి చెప్తాం.. తెలంగాణ నీళ్లను తరలిస్తే.. బీఆర్ఎస్ ఊరుకోదు’ అంటూ సీఎం రేవంత్ పై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ..



న్యూఢిల్లీ, జులై 17: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన (రెన్యూవబుల్ ఎనర్జీ) కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్ నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్శించనున్నాయన్నారు కేంద్రమంత్రి.

తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం.

గ్రిడ్ స్టెబిలిటీ, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (%దీజుూూ%)ను అభివృద్ధి చేయడం.

క్రిటికల్ బ్యాలెన్సింగ్ కెపాసిటీని అందించేందుకు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాల

2లో

# హైకోర్టులో సీఎం కి ఊరట.

హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.రేవంత్ రెడ్డి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ కేసులో తాజాగా గత నెల 20న ఇరువైపుల వాదనలు కూడా పూర్తయ్యాయి.దీంతో కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఇక తాజాగా జూలై 17 గురువారం ఈ కేసు తుదితీర్పును న్యాయస్థానం వెలువరించింది. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సంఘటన జరిగిన సమయంలో రేవంత్ రెడ్డి ఘటనాస్థలిలో లేరని దర్యాప్తులో తేలినట్టు న్యాయమూర్తి పేర్కొన్నారు. అంతేకాకుండా ఫిర్యాదుదారు చేసిన ఆరోపణలకు సరైన సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. కావును రేవంత్ రెడ్డిపై నమోదైన కేసును కొట్టివేస్తున్నట్టు తీర్పు వెలువరించింది.

## సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ.. విషయం ఇదే

అధ్యయనం, అమలు.

ప్రాజెక్టు అమలును వేగవంతం చేయడానికి, స్థానిక ఆర్థిక ప్రయోజనాలను పెంచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలతో లేదా బొగ్గు కంపెనీలు స్వతంత్ర ప్రాతిపదికన జాయింట్ వెంచర్ మోడల్స్ ఏర్పాటు చేయడం.

ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు.

## తెలంగాణలోని ఈ జిల్లాలకు రెయిన్ అలెర్ట్

కురిసిన వర్షాలతో సంతోషించిన రైతులు విత్తనాలు చల్లగా, మొలకెత్తిన అనంతరం వానలు తగ్గిపోయాయి. ఈ పరిస్థితిలో పత్తి పంట మాత్రం వరుస వానలతో కాస్త ఊపందుకున్నప్పటికీ.. వరి నాటు దశలో వర్షాభావం మరోసారి సమస్యగా మారింది. నెలరోజుల కిందటే వరి నార్లు వేసిన రైతులు ఇప్పటికీ దున్నకాల పనులను మొదలుపెట్టలేకపోతున్నారు. కంది, పెసర, జీలుగ వంటి ఇతర పంటల సాగు కూడా గణనీయంగా తగ్గిపోయింది. గత రెండేళ్లుగా తగిన వర్షపాతం లేకపోవడంతో భూగర్భజలాలు అడుగంటాయి. వరి సాగు విస్తీర్ణం పెరగడం, నీటి వినియోగం అధికమవడంతో బోర్లు, బావులు ఎండిపోయాయి. మే నెలాఖరులో కురిసిన వానలు రైతుల్లో ఆశ నింపినా.. జూన్‌లో వర్షాలు మందకొడిగా ఉండటంతో పంటల సాగు కష్టాల్లో పడింది. ఈ నేపథ్యంలో వర్షాలు సమృద్ధిగా కురవకపోతే ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలోని పంటల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జూలై 17(నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శుక్రవారం (18.07.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఎన్ ఎఫ్ సి నగర్. మధ్యాహ్నం 15.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, అంకుషాపూర్ విలేజ్, అంకుషాపూర్ అగ్రికల్చర్, ఔషపూర్ అగ్రికల్చర్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

## ఆషాడ జాతర (బోనాల) మహోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు : ప్రేమ కుమార్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ) :** కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ లోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యుడు కిషోర్ కుమార్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని బోనాల జాతర సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ బోనాల జాతరలో జనసేన నాయకులు కొల్లా శంకర్ , భోగాది వెంకటేశ్వరరావు , పండుగ సూర్య, పోలెబోయిన శ్రీనివాస్ ,పులగం సుబ్బు మరియు దేవాలయ కమిటీ సభ్యులు బి.శ్రీనివాస్,నర్సింగ్ యాదవ్ ,మల్లేష్ యాదవ్ ,ఏ.ప్రభాకర్ , ఈశ్వర్ ,సురేష్ ,ఆంజనేయులు, విష్ణు ,తుకారం , గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లిని దర్శించుకున్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి



**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్):** కూకట్ పల్లి మూసాపేట్ లోని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆషాడమాసం బోనాల పండుగ సందర్భంగా బోనాల జాతర కు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు గురువారం ఉదయం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి, ఈ కార్యక్రమంలో కార్మిక నాయకుడు రవి మాట్లాడుతూ అమ్మవారి కృప కటాక్షలకు పాత్రులైన తెలంగాణ రాష్ట్ర కార్మికులు, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి పారిశుద్ధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## - పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్, జూలై 17 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ నియోజకవర్గం లోని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో జిహెచ్ఎంసి పారిశుధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, డి. ఈ. చందన లతో కలిసి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది సేవలు అభినందనీయమని వారు చేసే సేవకు ఎంత పారితోషికం ఇచ్చిన తక్కువే అని, శానిటేషన్ సిబ్బంది ఒక్కరోజు లేకున్న హైదరాబాద్ హస్త వ్యస్తం అవుతుందని వారితో ప్రతి ఒక్కరు కూడా గౌరవంతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తిక్క సందీప్ జన్మదిన పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం





**ఘట్కేసర్ జులై 17 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దుల్లో జరిగిన ఎన్కౌంటర్లో వీరమరణం పొందిన గ్రేహౌండ్స్ జవాన్ తిక్క సందీప్ జన్మదిన పురస్కరించుకొని ఈరోజు ఘట్కేసర్ ఓఆర్ఆర్ దేనో కంపెనీ చౌరస్తా వద్ద కుటుంబ సభ్యులు మరియు శ్రీ ఆదర్శ యూత్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా 1000 మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఆదర్శ యూత్ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్లు టేబులు పంపిణీ

**సూర్యాపేట జిల్లా. తిరుమలగిరి( నమస్తే హైదరాబాద్ ప్రతిని)** తిరుమలగిరి మండలంలోని తొండ ప్రభుత్వ పాఠశాలలోనే ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని విజ్ఞాన భారతీయ ఇంజనీరింగ్ కళాశాల చైర్ పర్సన్ గౌతమ్ రావు అన్నారు వి బి ఐ టి కళాశాల చెందిన పలువురు విద్యార్థులు స్ట్రీట్ అవసరమైన అవసరాలను గుర్తించి రెండు లక్షల రూపాయల విలువైన సైన్స్ ల్యాబ్ వస్తువులు కంప్యూటర్ టేబుల్స్ సౌండ్ సిస్టం సీసీ కెమెరాలను గురువారం పాఠశాలకు అందించారు ఈ సందర్భంగా గౌతమ్రా మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక బాధ్యత ఉండాలని యువత దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు ప్రభుత్వ పాఠశాలను యువత బలోపేతం చేయాలని కోరారు. గ్రామాలలో అందరూ కలిసికట్టుగా ఉంటే అభివృద్ధి చెందుతాయని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని విద్యార్థులు యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ అలరించాయి ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ శాంతయ్య హైదరాబాద్ డిప్యూటీ డిఈఓ గాజుల శ్రీనివాస్ స్వరూపా రాణి పోతులయ్య స్నేహ రెడ్డి బాలాజీ ఎన్ శాతవాహనరావు రామాంజనేయ సోమనారాయణ వినోద రావు పుల్లయ్య వెంకన్న లక్ష్మయ్య ఎస్ఎంసి చైర్మన్ మేడా అనిత ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా శివారెడ్డి జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి జూలై 17 (నమస్తే హైదరాబాద్):** బాలానగర్ ఇండస్ట్రియల్ న్యూ కోపరేటివ్ ట్రాన్స్పోర్ట్ సర్వీస్ అధినేత శివారెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు.మిత్రులు మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న కార్మికులకు ఐక్యత కోసం పనిచేస్తానని ఆయన అన్నారు.కార్మికులకు ఎటువంటి సమస్య ఎదురైన తాను ముందుండి సమస్య పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవజీవనర్ కాలనీ జనరల్ సెక్రెటరీ ఆర్కే రాజు,శివాలయం మాజీ చైర్మన్ కుక్కల రాము ముదిరాజ్, తుల్జా భవాని క్లాత్ ఎంపోరియం యజమాని బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కిట్లు పంపిణీ చేసిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్

**ఉప్పల్, జూలై 17 ( నమస్తే హైదరాబాద్ ):** హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్ డివిజన్ కార్యాలయంలో జిహెచ్ఎంసి కార్మికులకు కిట్స్ (గ్లౌజులు, మాస్కులు,సబ్బులు,)వ్యక్తిగత సామాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి సిబ్బంది ప్రతిరోజూ తప్పకుండా విధులకు హాజరు కావాలని సూచించారు.కార్మికులు విధులతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. విధుల్లో పాల్గొనేటప్పుడు చేతులకు గ్లౌజులు, మాస్కులు, వేసుకొని విధుల్లో పాల్గొన్నాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా నాయకురాలు కొండేరు స్రవంతి, జిహెచ్ఎంసి డి. ఈ. సిహెచ్. చందన, జవాన్లు మారయ్య, నర్సింగ్ ,పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రంధాలయ నూతన బిల్డింగ్ నిధుల కోసం కృషి

## సూర్యాపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జులై 17:**తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రంధాలయాలను ఆకస్మికంగా పరిశీలించి, అవసరమున్న చోట నూతన బిల్డింగ్ నిర్మాణాల కోసం శ్రీకారం చుట్టినట్లు సూర్యాపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి నాగారం జాజిరెడ్డిగూడెం తుంగతుర్తి నూతనకల్ నిమ్మికల్ గ్రంధాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో సుమారు 1 కోటి 50 లక్షలతో నూతన బిల్లింగ్ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లోని గ్రంథాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. సూర్యాపేట జిల్లాలో బడుగు బలహీన వర్గాల యువతి యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరంతరం కష్టపడి చదివి ఉన్నతమైన ఉద్యోగాలు పొందడం గర్వించదగ్గ విషయం అన్నారు. తుంగతుర్తి గ్రంధాలయం ఇరుకుగా ఉన్నందున, తక్షణమే నూతన బిల్డింగ్ నిర్మాణం కోసం జిల్లా మంత్రి నల్ల మాస ఉత్తంకుమార్ రెడ్డితో మాట్లాడి ప్రత్యేక నిధులు మంజూరు కి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విశ్రాంతి ఉద్యోగుల భవనంలో తుంగతుర్తి మండలం లోని ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. పలువురు ఆర్యవైశ్యులు ఆర్యవైశ్య సంఘం భవనము ప్రహరీ నిర్మాణానికి నిధులు ఇప్పించాలని కోరగా, సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ మించార్జ్ రంగారావు శ్యాంసుందర్ రెడ్డి సోమయ్య ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య బండారు దయాకర్ పోలవరపు సంతోష్ ఓరుగంటి శ్రీనివాస్ తల్లాడ కేదారి గోపారపు సత్యనారాయణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఈగ నాగన్న, ప్రధాన కార్యదర్శి గుండా శ్రీను కోశాధికారి మా శెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డిసికి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ బండాల గీతా ప్రవీణ్



**ఉప్పల్, జూలై 17 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్ రాజు ను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఫ్యాషన్ స్టోర్ ను ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్






**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):**124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ మెయిన్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన సాండీ ఫ్యాషన్స్ మెన్స్ వేర్ మతియు సాండి స్పోర్ట్స్ ను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జగద్గిరిగుట్ట సిఐ నరసింహ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్టోర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలుపుతూ మీరు ఏర్పాటు చేసుకున్న ఫ్యాషన్ స్టోర్ మంచి బిజినెస్ జరుపుకొని దినదిన అభివృద్ధి చెందుతూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనీల్ రెడ్డి, వెంకట్ నాయక్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, ఆదర్శ్, మహేష్,ఆకాష్, శివప్రసాద్ కుంచెల, వల్లేపు మోసెస్, అజయ్, శివ గంగాధర్, రంజిత్,పుష్పందర్,చక్రి,నాని, మైపాల్ రెడ్డి, మనోజ్, శ్రీకాంత్, జయంత్,చిన్న,జోయల్ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎల్ సింహాద్రి బాబు నియామకం



**హైదరాబాద్, జూలై 17 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎల్ సింహాద్రి బాబు నియమించినట్టు సంస్థ చైర్మన్ మాధవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ మేరకు ఎల్. సింహాద్రి బాబు సంస్థలో ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా నియమితులైన సింహాద్రి బాబు మాట్లాడుతూ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ " మా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన చైర్మన్ మాధవ్ , మా నియామకానికి కృషి చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ కి కృతజ్ఞతలు తెలియజేశారు . మానవ హక్కుల పరిరక్షణ కోసం మా శక్తి మేరకు పనిచేస్తానని, బాధితులకు అండగా నిలిచి, న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు."సంస్థ అభివృద్ధికి సద్వ్యవస్థాపకతతో పని చేస్తానని, హక్కులు భంగమవుతున్న ప్రతిసారి హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరపున గట్టిగా స్పందిస్తామని, నన్ను నియమించడం సామాజిక బాధ్యతను మరింత పెంచినట్లుందని వారు అన్నారు.ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు నూతనంగా నియమితులైన ఎగ్జిక్యూటివ్ మెంబర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతి ఆడబిడ్డ ఉన్నత చదువుతో ముందుకెళ్లాలి-సిడిపిఓ శ్రీజ



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జులై 17:**ఆత్మవిశ్వాసమే ఆయుధంగా ఆడబిడ్డలు ముందుకు సాగాలని సిడిపిఓ శ్రీజ విద్యార్థులకు సూచించారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/ కళాశాలలో తెలంగాణ ప్రగతిశీల తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు తల్లిదండ్రుల భరోసా అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు ఐసిడిఎస్ సిడిపిఓ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆడపిల్లలకు చదివే ఆధారమని సమాజంలో ప్రతి విద్యార్థిని ఉన్నత చదువులు చదివి వారి కాళ్లపై వారు నిలబడాలని శ్రీజ అన్నారు. విద్య ద్వారానే ఆత్మవిశ్వాసం పెంపుతుందని పేర్కొన్నారు. బాలికల చదువుల కోసం తెలంగాణ ప్రభుత్వం సోషల్ పేరు గురుకులాలతో పాటు విదేశీ విద్య సైతం తోడ్పాటునందిస్తుందని ఇలాంటి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకొని ముందుకు సాగాలని కోరారు. ఒత్తిడిని ఎదుర్కొనే శక్తిని కూడగట్టుకొని వాటిని జయించాలన్నారు. హాలో సరిత ప్రతి జీవితంలో ఒత్తిడి అనివార్యమని దానిని ప్రశాంతంగా ఎదుర్కోవడం మన చేతిలోనే ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి,ప్రగతిశీల తల్లిదండ్రుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బాలేంల ఉప్పలయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి ఎండి అశోక్ రెడ్డి ని కలిసిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు

**ఉప్పల్, జూలై 17 ( నమస్తే హైదరాబాద్ ):** రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు గురువారం హెచ్ఎండబ్ల్యూఎస్( జలమండలి )ఎండీ అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ని కలిసిన కార్పొరేటర్ , రామంతపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్‌లో 30 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత సివరేజ్ లైన్ మార్పిడి, సాబేరకాలనీ, కుర్మానగర్, శ్రీనగర్ కాలనీ హనుమాన్ టెంపుల్ ప్రాంతాల్లో కొత్త సివరేజ్ లైన్ ఏర్పాటుకు సంబంధించిన సమస్యలను వివరంగా వివరించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించి, తక్షణమే అవసరమైన ఎస్టిమేషన్లు తయారుచేయాలని అధికారులను ఆదేశించారు.తాను తన నిధుల నుండి పనులు చేపట్టేందుకు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఈ మేరకు అధికారిక లేఖను ఎస్ఎండీ అశోక్ రెడ్డి కి అందజేశారు. లేఖను తీసుకున్న అశోక్ రెడ్డి సంబంధిత పరిలకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ కు హామీ ఇచ్చారు.



# ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు





**ఉప్పల్, జూలై 17 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ గా వచ్చిన జి. రాజు ని మర్యాద పూర్వకంగా ఉప్పల్ సర్కిల్ కార్యాలయం లో బీజేపీ ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, నాయకులు కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ని ఉప్పల్ సర్కిల్ లో అనేక సమస్యలు ఉన్నాయని వాటిపైన ప్రత్యేక దృష్టి సారించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్వంచ విట్టల్, సంఘీ స్వామి యాదవ్, తిరుపతి సత్యనారాయణ, దర్గ కృష్ణ, కావూరి వాసు, కార్తీక్ యాదవ్, జెర్రిపోతుల కిషన్, ముత్యాల కృష్ణ రెడ్డి, కొంగరి రామచందర్, ఎండీ. అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటిని విడుదల చేయాలని రైతుల రాస్తారోకో

సాగునీటిని విడుదల చేయాలంటూ మండలంలోని పలు గ్రామాల రైతులు రాస్తారోకో చేపట్టారు. మధ్యమానేరు కుడికాలువ ద్వారా సాగునీటిని అందించాలని డిమాండ్ చేస్తూ పొత్తూరు గ్రామసమీపంలోని వంతెనపై గురువారం రైతులు నిరసనకు దిగారు. రైతుల నిరసనకు బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ సిద్దం వేణు మాట్లాడుతూ సరైన వర్షాలు కురియకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కొంతమంది రైతులు ఇప్పటివరకు నాట్లు వేయలేదని, మరికొందరి రైతుల చేన్లు ఎండిపోతున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఏనాడు ఇలాంటి పరిస్థితి ఏర్పడలేదన్నారు. రైతులు కోరినప్పుడు నీటిని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. రైతులు అనేక రోజులుగా సమస్యను వివరిస్తున్నా ఇంతవరకు ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధితోనే దేశ ప్రగతి

వేములవాడ టౌన్, జూలై 17 మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగితేనే దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అ న్నారు. వేములవాడ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మహిళ సమాఖ్య సంఘాల కు వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ, ఇటీవల మరణించిన మహిళా సంఘ సభ్యులకు ప్రమాద బీమా చెక్కులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోటి మంది మహిళను కోటీశ్వ రులను చేయాలనే సంకల్పంతోనే ముందుకు సాగుతున్నారన్నారు. ఇందిరమ్మ రా జ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్‌రెడ్డి ప్రజాప్రభుత్వంలో మహిళ తల్లులకు పెద్దపీట వేశారన్నారు. గతంలో వైఎస్ పావలా వడ్డీకి రుణాలు మం జూరు చేశారని, ఐకేపీ రుణాలను మంజూరుచేశారని, ఐకేపీ కేంద్రాలను ప్రారం భం చేసి మహిళలకు ఆర్థిస్వాలంభన దిశగా ప్రోత్సహం అందించాలని తెలిపారు. ప్రజాప్రభుత్వంలో మహిళలకు రూ.20వేల కోట్లకు పైగా కేటాయించామన్నారు. గత ప్రభుత్వ మహిళ సంఘాలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలారు విద్యుత్‌ప్లాంటులు, ఆర్టీసీ సంస్థకు అద్దె బ స్సులు, పెట్రోల్ బంక్‌లు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వంటి అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం నూతనంగా అం దించే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళ పేరుమీద మంజూరు చేస్తున్నామన్నారు. 93లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు. ఇందిరా మహిళ శక్తిలో భాగంగా మహిళలు ఆర్థికంగా ఎదగా లని మైక్రోఎంటప్రైజేషన్, మహిళ శక్తి స్టిచింగ్ సెంటర్స్, ఇవెంట్ మేనేజ్‌మెంట్ యూనిట్లు, సోలర్ పవర్‌ప్లాంట్‌లు, డైరీ యూనిట్స్ వంటి వాటిని ఏర్పాటు చేయ డం, వడ్డీ లేని రుణాలను మంజూరు చేశామన్నారు. నియోజకవర్గంలో అన్ని రం గాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళుదామని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఆశీర్వాదాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ శేషాద్రి, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, చెలుకల తిరుపతి, కచ్చ కాయల ఎల్లయ్య తదితరులు ఉన్నారు.



# మంత్రి అనగాని గారిని కలిసిన శాసన సభ్యులు కన్నా గారు

సత్తెనపల్లి శాసన సభ్యులుశ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు. రెవెన్యూ స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి వర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారిని. సచివాలయం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి. సత్తెనపల్లి అభివృద్ధి. సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.

## మా రూటే సపరేట్ అంటున్న సచివాలయ సిబ్బంది

# ప్రజలకు సేవలు అందేనా!




**నమస్తే హైదరాబాద్ :** మండల కేంద్రమైన వలేటివరిపాలెం సచివాలయము గురువారం ఉదయము11 గంటలకు తలుపులు తెరుచు కోలేదు. సచివాలయ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తము పలువురుఅర్జీ దారులు వచ్చి కార్యాలయ తలుపులు తెరవకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు. సిబ్బందిని ఇదేమిటని ప్రశ్నిస్తే ఓ సిబ్బంది వద్ద కార్యాలయ తలుపుల తాళాలుఉన్నాయని చెప్పారు.

# షీ టీమ్ బృందం యొక్క అవగాహన కార్యక్రమము

## చిలుకూరు పోలీసు స్టేషన్ పరిధి

**నమస్తే హైదరాబాద్ :**సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ, ఐపిఎస్ ఆదేశాల మేరకు, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అధ్వర్యంలో షీ టీమ్ సిబ్బంది తేదీ. 17-07-2025 న గురువారం మండల కేంద్రంలో గల మీట్స్ కళాశాల నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భగా కోదాడ షీ టీమ్ ఎస్ ఐ. మాధురి మాట్లాడుతూ విద్యార్థులకు షీ టీమ్ అంటే ఏమిటి మరియు అది ఎలా పని చేస్తుంది, అది వారికి ఎలా ఉపయోగపడుతుంది, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియాలో వేధింపులను గురించి, మహిళల అక్రమ రవాణా, బాలల దుర్వినియోగం, బాల్య వివాహాలు, బాల కార్మికులు, చైల్డ్ లైన్ 1098, బోండెడ్ లేబర్, పోక్సో చట్టం గురించి, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్, యాంటీ-ర్యాగింగ్, సెల్ఫ్ డిఫెన్స్, సైబర్ క్రైమ్, ఎక్కడైనా సమస్యలు ఉంటే అత్యవసరంగా సంప్రదించదానికి 100 డయల్ మరియు షీటీమ్ నంబర్ 8712686056 గురించి అవగాహన కల్పించడం జరిగింది.షీ టీమ్స్ మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇది ముఖ్యంగా రద్దీ ప్రదేశాల్లో మహిళలపై జరుగుతున్న వేధింపులపై ప్రత్యేక దృష్టి సారిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో షి టీమ్ మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి గారు, పాఠశాల ఉపాధ్యాయునిలు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



# బోనాల పండుగ నిర్వహణపై సమీక్షా సమావేశం

## పాల్గొన్న కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్, కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీ వాణి వెంకట్రావు , మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి







**ఉప్పల్, జూలై 17 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో బోనాల సందర్భంగా డిప్యూటీ కమిషనర్ జి. రాజు అధ్యక్షతన గురువారం మున్సిపల్ సమావేశం హాల్ లో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, రామంతపూర్ బండారు శ్రీవాణి వెంకట్రావు , ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు అధికారులకు పలు సూచనలు, సలహాలు చేపట్టవలసిన చర్యల గురించి తెలియజేశారు. ఉప్పల్, రామంతపూర్, హబ్సిగూడ, చిలుకానగర్ డివిజన్ల పరిధిలోని అన్ని ఆలయాల వద్ద పారిశుధ్య పనులు వెంటనే నిర్వహించాలని ఆలయాల వద్ద విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేయాలని,రోడ్ల మరమ్మతులు చేయాలనీ ,ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కలగకుండా అన్ని శాఖల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి. నాగరాజు, మున్సిపల్ ఈ.ఈ.వి.హరిలాల్, టౌన్ ప్లానింగ్ ఏసిపి పి కృష్ణమూర్తి, సానిటేషన్ డిప్యూటీ ఈ. ఈ. సిహెచ్ చందన, ఉప్పల్ విద్యుత్ శాఖ ఏ.డి.ఈ. కె. రవీందర్, జలమండలి డీజీఎం రజనీకాంత్, ఎస్ ఎఫ్ ఓ బి. పద్మయ్య, సైనిక్పురి విద్యుత్ శాఖ ఏడిఏ ఎండి అన్వర్ ఏఈటి శ్రీవాణి లతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాచారం డివిజన్ అభివృద్ధికి నిధుల మంజూరు..!

## -రూ. 30లక్షలతో చేపట్టనున్న పనులు





**ఉప్పల్, జూలై 17 ( నమస్తే హైదరాబాద్):** నాచారం డివిజన్‌కు నిధులు మంజూరు అయ్యాయి. నాచారం డివిజన్‌లోని కార్తికేయ నగర్ కాలనీలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు రూ.33 లక్షల నిధులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి మంజూరు చేయించారు. ఈ నిధులతో త్వరలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. డివిజన్‌కు నిధులను మంజూరుకు సహకరించిన పరమేశ్వర్‌రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కాలనీ వాసులు.
నాచారం డివిజన్‌లోని శుభం క్లాసిక్ అపార్టుమెంట్,కార్తికేయ నగర్ లో సీసీ రోడ్ నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు అయ్యాయి. కార్తికేయ నగర్ కాలనీలవాసులకు నిధుల మంజూరుకు సంబంధించిన పత్రాలను పరమేశ్వర్‌రెడ్డి, అందచేశారు.ఈ కార్యక్రమంలో నాచారం కాంగ్రెస్ నాయకులు సంతోష్ రెడ్డి ,ఎల్ వీ రావు ,రిత్విక్ శర్మ ,దివ్య కాంచన ,శామ్ సుందర్,వీర రెడ్డి,ఎల్ వి ప్రసాద్,శాస్త్రి ,కనకయ్య ,శరత్ ,ప్రమిత్,కిషోర్,రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి సీనియర్ నేత కొల్లు బాల్ రాజ్ జన్మదిన వేడుకలు జన్మదిన వేడుకలు

## ం విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు, పారిశుద్ధ్య కార్మికుల కు సన్మానం, సరస్వతి విద్యాలయంలో జన్మదిన వేడుకలు





**ఉప్పల్, జూలై 17 ( నమస్తే హైదరాబాద్ ):**ఉప్పల్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కొల్లు బాల్ రాజ్ కురుమ
జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలను నిర్వహించి సేవ సౌభ్రాతృత్వాన్ని చాటుకున్నారు . ఉప్పల్ జిల్లా పరిషత్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న పిల్లలకు ఉచ్చిత కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు అందజేయడం జరిగింది.పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివని కుటుంబ సమేతంగా పారిశుధ్య కార్మికులను సత్కరించారు. ఈ సందర్భంగా కొల్లు బాలరాజ్ కురుమ గారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. ఆరోగ్య, పారిశుధ్య పరిరక్షణలో నిత్యం సేవలు అందిస్తున్నారని,పారిశుధ్య కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని వారి అభివృద్ధికి సహకరించాలన్నారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ - ఉప్పల్ నందు విద్యార్థులతో వారి జన్మదిన వేడుకలు జరుపుకోవటం జరిగింది.విలువలతో కూడిన విద్యని ఆంధిస్తు, విద్యార్థులలో దేశభక్తి ధైవభక్తి ని నింపే గొప్ప ప్రయత్నాన్ని చేస్తున్న ఉపాధ్యాయుల విశేషమైన సేవలను కొని ఆడారు.

# ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తి చేసుకోవాలి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకొని ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పిలుపునిచ్చారు. చందుర్తి మండలంలోని రామారావు పల్లె గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామంలో వీధి కుక్కలు ఎక్కువగా తిరగడం గమనించిన కలెక్టర్ వాటిని నియంత్రించాలని పంచాయతీ సెక్రెటరీ, అధికా రులకు ఆదేశించారు. గ్రామాల్లో నిత్యం పారిశుధ్య పనులు నిర్వహించాల న్నారు. సనుగుల గ్రామపంచాయతీ పరిధిలో రహదారుల వెంట ఇరువైపు లా గడ్డి, పిచ్చిమొక్కలు పెరగడం, వర్షపునీరు నిలిచి ఉండడాన్ని గమనించి వాటిని తొలగించాలని సూచించారు. గ్రామంలో అవసరమైన చోట్ల సీసీరోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నిత్యం పారిశుధ్య పనులు చేయించాలని, నీరు నిలవకుండా చర్య లు తీసుకోవాలని సూచించారు.

# శానిటేషన్ సిబ్బందికి ఆరోగ్య రక్షణ కిట్లు పంపిణీ చేసిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, జూలై 17 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్లో జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందికి స్థానికలికార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి  ఆరోగ్యపరమైన జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి రక్షణ కిట్టు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులను నియంత్రణకు చేసే సేవలు మరువలేనివని  రక్షణ కిట్లు రెగ్యులర్ గా వినియోగించుకొని విధులు నిర్వహించేటప్పుడు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. డివిజన్లో ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా సక్రమంగా పనులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డి. ఈ. చందన , డివిజన్ అధ్యక్షుడు బాకారంలక్ష్మణ్ , ఈగా ఆంజనేయులు ముదిరాజ్ , తుమ్మల దేవి రెడ్డి, ల ప్రభాకర్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ,అలుగుల అనిల్. అల్వాల్ భాస్కర్,విజయ్, బొడిగె మల్లేష్, మోహన్, ఇతరులు పాల్గొన్నారు.

# భారత్ నేతృత్వంలో ఏఐ-ఆధారిత ఆవిష్కరణలతో గ్లోబల్ క్రియేటివ్ ఎకానమీ

<u>సమాచార-ప్రసార శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు</u>

<u>వేవెక్స్ స్టార్టప్ యాక్సిలరేటర్ వేదికగా కళా సేతు, భాషా సేతు పోటీల్లో పాల్గొనండి:</u>

<u>దేశంలోని ప్రముఖ ఏఐ అంకుర సంస్థలకు శ్రీ జాజు ఆహ్వానం</u>




**నమస్తే హైదరాబాద్,17 జులై, ( హైదరాబాద్):** దేశవ్యాప్తంగా ప్రతి భాషలో ప్రతి ఒక్కరికీ సమగ్ర సమాచారాన్నిఅందించడానికి భాషాపరమైన అంతరాలను తగ్గించే ఏఐ-ఆధారిత పరిష్కారాలను అమలు చేసే దిశగా  సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకుంటోంది. దేశవ్యాప్తంగా ఏఐ/ఎమ్ఎల్-ఆధారిత సాంకేతిక పరిష్కారాల కోసం కృషిచేస్తున్న ఇంక్యుబేటర్లు, అంకుర సంస్థలతో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు ఈరోజు హైదరాబాద్లోని టి-హబ్ లో ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో టి-హబ్ సీఈఓతో పాటు, టి-హబ్లో వివిధ కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్న అంకుర సంస్థలు, ఐఐటీ హైదరాబాద్, ఎన్ఐటీల ఎక్సలెన్స్ సెంటర్ల ప్రతినిధులు, ఇంజినీరింగ్ విద్యాసంస్థలలో  క్రియాశీల ఆవిష్కరణ విభాగాల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా  శ్రీ జాజు మాట్లాడుతూ.. దేశంలోని క్రియేటివ్ ఎకానమీని ప్రోత్సహించాలనే గౌరవ ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వేవెక్స్ స్టార్టప్ యాక్సిలరేటర్ వేదికను ఏర్పాటు చేసిందన్నారు. భవిష్యత్తుకు సన్నద్ధంగా ఉండే అత్యాధునిక డిజిటల్ వ్యవస్థ నిర్మాణంలో కీలకమైన 'కళా సేతు', 'భాషా సేతు' పోటీలను ఈ వేదిక ద్వారా ప్రారంభించామని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని.. దేశంలోని భాషాపరమైన, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే పరిష్కారాలను దేశీయంగాను, పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగాను అభివృద్ధి చేయాలని ప్రముఖ ఏఐ అంకుర సంస్థలను శ్రీ జాజు ఆహ్వానించారు.

%ష్ట్రజూం://ఖుజవఞ.ఖుజవంఝుఓఝుతీ.ఔశీఎ% లోని వేవెక్స్ పోర్టల్ ద్వారా 'కళా సేతు', 'భాషా సేతు' పోటీల కోసం అంకురసంస్థలు నమోదు చేసుకుని, దరఖాస్తు చేసుకోవచ్చు. పోటీలకు సంబంధించిన సాంకేతిక, ఇతర వివరాలు వేవెక్స్ పోర్టల్లో అందుబాటులో ఉన్నాయి.. ఎంపికైన బృందాలు తమ పరిష్కారాలను న్యూఢిల్లీలో జాతీయ స్థాయి జ్యూరీ ఎదుట ప్రదర్శించాల్సి ఉంటుంది. పోటీల్లో విజేతగా నిలిచిన అంకుర సంస్థ తమ  పరిష్కారాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి అనువుగా ఎంఓయూ అందజేస్తారు. అలాగే  .. ప్రయోగాత్మక దశలో ఏఐఆర్, డీడీ, పీఐబీల సహకారంతో పాటు వేవ్ఎక్స్ ఇన్నోవేషన్ ప్లాట్ఫామ్ కింద ఇంక్యుబేషన్ అవకాశాలు లభిస్తాయి.

వేవ్స్ కార్యక్రమంలో భాగంగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వేవెక్స్ పేరుతో స్టార్టప్ యాక్సిలరేటర్ విభాగాన్ని ప్రారంభించింది. ఇది మీడియా, వినోదం, భాషా సాంకేతికత రంగాల్లో ఆవిష్కరణలను పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తుంది. గత మే నెలలో ముంబయిలో నిర్వహించిన వేవ్స్ సదస్సులో భాగంగా.. ప్రభుత్వ సంస్థలు, పెట్టుబడిదారులు, పరిశ్రమ ప్రముఖులతో ప్రత్యక్షంగా సంభాషించేందుకు వీలు కల్పించడం ద్వారా 30కి పైగా సమర్థ అంకుర సంస్థలకు నిధులు పొందే అవకాశాలను వేవెక్స్ కల్పించింది. హ్యాకథాన్లు, ఇంక్యుబేషన్,  మెంటార్షిప్, జాతీయ స్థాయి వేదికలతో కలిసిపనిచేయడం వంటి కార్యకలాపాల ద్వారా వేవెక్స్ విప్లవాత్మక ఆవిష్కరణలకు సహకారం అందిస్తోంది.

# పీర్జాదిగూడలో బీఆర్ఎస్ గూటికి చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు..

## - మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సమక్షంలో చేరిక






**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 3వ డివిజన్ పరిధిలోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీ లకు చెందిన సుమారు 20 మంది నాయకులు 3వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోనేటి వెంకట్ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సాయిప్రియ నగర్ కాలనీ బీజేపీ నాయకులు అమర్ పటేల్ తో పాటు నాగరాజు రావు, ప్రశాంత్, మహేష్, ఆంజనేయులు పటేల్, సంతోష్, లక్ష్మారెడ్డి, అబ్దుల్, భాస్కర్, శంకర్, అశోక్, రవికాంత్, సునీల్, రామిరెడ్డి, గౌస్ భాయ్, కిషోర్, టింకు, శామ్యూల్, జోసెఫ్, రవితో పాటు తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, 4వ డివిజన్ అధ్యక్షులు యసారం శ్రీనివాస్, 2వ డివిజన్ అధ్యక్షులు బాల్ రాజు, 3వ డివిజన్ జనరల్ సెక్రటరీ పింగళి జోగిరెడ్డి, రెండవ డివిజన్ యూత్ అధ్యక్షుడు కిరణ్ నాయక్, 2వ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల శ్రీనివాస్ అత్యధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# స్పిల్‌వే శాశ్వత మరమ్మతులకు చర్యలు

%నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్పిల్‌వేకు శాశ్వత మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని ఓఅండ్ఎం(ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్) ఈఎన్‌సీ శ్రీనివాస్ తెలిపారు. సాగర్ ప్రాజెక్టు పరిశీలన భాగంగా గురువారం ఆయన సాగర్ ప్రధాన డ్యామ్, గ్యాలరీలు, క్రస్ట్ గేట్లు స్పిల్‌వే, ఎడమ కాల్వ, ఎర్త్ డ్యామ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఎన్‌సీ శ్రీనివాస్ మాట్లాడుతూ సాగర్ ప్రాజెక్టు స్పిల్‌వేకు శాశ్వత మరమ్మతుల కోసం ఇప్పటికే పలు కంపెనీలతో కలిసి పరిశీలించి చర్చించామని, ఏ ఒక్క కంపెనీ కూడా మరమ్మతులకు ముందుకు రాలేదన్నారు. ఇకపై ప్రతి ఏటా స్పిల్‌వేపై పడిన గుంతలను వెంటనే పూడ్చివేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఏడాది మరమ్మతులు చేపట్టడానికి స్పిల్‌వే వద్ద అటు ఇటు కదిలే క్రేన్‌ను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం గ్యాలరీలను పరిశీలించి గ్యాలరీలోని ఫ్లోరస్ హోల్స్‌లో (ఊటనీరు బయటకు వచ్చే మార్గం) పేరుకుపోయిన కాల్షియంను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రాజెక్టు నిర్వహణలో సమస్యలుంటే పరిష్కరిస్తాం

క్రస్ట్ గేట్లు ఎత్తడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ప్రాజెక్టు ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు నిర్వహణలో ఏ చిన్న సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఏ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం విజయవిహార్ అతిథి గృహంలో ప్రాజెక్టు ఇంజనీర్లతో కలిసి సమీక్ష ఏర్పాటుచేశారు. ఈ సమీక్షలో నెల్లికల్లు ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నిడమనూరు మండలం తుంగపాడు వద్ద నిర్మిస్తున్న చెక్ డ్యాం నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎడమ కాల్వ ఆధునికీకరణ పనులు ఈ నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు సీఈ అజయ్‌కుమార్, ఇంచార్జీ ఎస్ఈ మల్లికార్జున్‌రావు, ఈఈలు వెంకటయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో "బాబు షూరిటీ మోసం గ్యారంటీ రీకాలింగ్ మేనిఫెస్టో " కార్యక్రమం

**నమస్తే హైదరాబాద్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో "బాబు షూరిటీ మోసం గ్యారంటీ రీకాలింగ్ మేనిఫెస్టో " కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అధితిగా హాజరైన మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అని అందరితో ఓట్లు వేయించుకొని ఇప్పుడేవెూ అన్ని పథకాలు ఇచ్చాను అంటున్నారు.ఎవరైనా ఇవ్వలేదు అంటే వాళ్ళ నాలుక మందం అంటున్నారు.జగన్ అన్న అందుకే ఒక క్యూఆర్ కోడ్ ద్వారా మోసం రికార్డుగా ఇస్తున్నాడు క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే  చంద్రబాబు ఏం హామీలు ఇచ్చారో ఎంత నష్టపోయారో తెలుస్తుంది అని అన్నారు .అబద్ధాలని నిజం చేస్తున్నాయి.ఈ పచ్చ మీడియా చానళ్ళు  అబద్ధాలని నిజంగా ఫేక్ ప్రచారం చేస్తున్నాయి అందుకే ప్రతి వైఎస్ఆర్సిపి కార్యకర్త ఇంటింటి తిరిగి చంద్రబాబు నాయుడు మోసాలను తెలియపరచాలని.ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఇమామ్ ఖాసిం అంగార్వలి చిన్న మొహరం వేడుకలు

## మహమ్మద్ ముజావర్ ఆధ్వర్యంలో



**నమస్తే హైదరాబాద్ :** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణం వీకే ఆదినారాయణ రెడ్డి కాలనీ లో ఇమామ్ ఖాసిం  అంగార్వలి చిన్న మొహరం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ముస్లిం పెద్ద అయినటువంటి ముజావర్ మహమ్మద్ మరియు బాబా ఫక్రుద్దీన్ పెద్దలు మాట్లాడుతూ చిన్న మొహరం వేడుకలు ప్రతి సంవత్సరం  ఘనంగా నిర్వహించామని పెద్ద ఎత్తున మొహరం వేడుకలను జన సందోహంతో పురవీధుల గుండా ఇమామ్ ఖాసిం అంగార్వలి స్వాములవారిని ఊరేగించడం జరిగినది. స్వాములవారి కి వివిధ రకాల పూలమాలలతో అలంకరించి ఘనంగా నిర్వహిస్తున్నామని ముస్లిం పెద్దలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తాదులు మహమ్మద్ బాబా.ఫక్రుద్దీన్ చిన్న బాబా ఫక్రుద్దీన్.షేక్షావలి. బషీర్. బాబా పిట్టు. నరసింహ. జగన్. పవన్ శివ వరుణ్ శాసు కాలనీవాసులు మొదలగున వారు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.




**నమస్తే హైదరాబాద్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో  పట్టణం , మండలం "బాబు షూరిటీ మోసం గ్యారంటీ రీకాలింగ్ మేనిఫెస్టో గురువారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అధితిగా హాజరైన మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో అబద్ధాలపుట్ట అని అన్నారు. బాబు మోసాలను ప్రతి ఇంటికి  తెలియజేయాలని ఆ కుటుంబం ఎంత లబ్ధి కొల్పోయిందో తెలియజేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూరియా కోసం బారులు

హుజూర్‌నగర్ మండలంలో యూరియా కొరత రైతులను నిరాశకు గురిచేస్తోంది. బూరుగడ్డ సహకార పరపతి సంఘం ఎదుట గురువారం యూరియా కోసం రైతులు తరలివచ్చారు. బుధవారం సంఘానికి 444బస్తాల యూరియా రాగా గురువారం తెల్లవారుజాము నుండే యూరియా కోసం రైతులు బారులుతీరారు. బస్తా రూ.266లకు విక్రయించారు. బూరుగడ్డ రెవెన్యూ క్లస్టర్ పరిధిలో సుమారు 5వేల ఎకరాలు ఉండగా ఎకరానికి 2 బస్తాల చొప్పున యూరియా అవసరం కాగా కనీసం బస్తా కూడా సరఫరా కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పీఏసీఎస్ పరిధిలో రైతులు యూరియా కోసం తీవ్రఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## షేక్ వారి వివాహ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గజ్జల



**నమస్తే హైదరాబాద్ :** ముప్పాళ్ళ మండలం గోళ్ళ పాడు గ్రామంలో షేక్ సుల్తాన్, కరీమున్ (లేట్) కుమార్తె షాహీరాబాద్ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు ప్రజాప్రతినిధులు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులను ఘనంగా సన్మానించిన వరదరాజ



**నమస్తే హైదరాబాద్ :** , అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహ స్థాపకులు పబ్బిశెట్టి వరదరాజ ఆధ్వర్యంలో న్యాయవాదులు కేసినేని రాజశేఖర్ రెడ్డి, తలపనేని గోపాలకృష్ణ, ఏలూరి సాంబశివరావు, అల్లాడి సునీల్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వరదరాజా మాట్లాడుతూ అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా న్యాయవాదులను సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నగంటి వెంకటేశ్వర్లు,చీమకుర్తి పేరయ్య,పొన్నగంటి మాల కొండయ్య,రాయి సుబ్బారావు,ఓరుగంటి శివశంకర్, మరాశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముప్పాళ్ళలో సుపరిపాలనలో తొలి అడుగు

### రాష్ట్ర మారి టైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య



**నమస్తే హైదరాబాద్ :** పొన్నలూరు మండలంలోని ముప్పాళ్ళ గ్రామం నందు నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగుకార్యక్రమ%శీ% కు పాల్గొన్న రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ పథకాలైన తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం పథకం సకాలంలో అందుతున్నాయా లేదా అని ఆరా తీసి వారి సమస్యలు అడిగి తెలుసుకోన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఇది పేదల ప్రభుత్వం ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్

**నమస్తే హైదరాబాద్ :** గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గ తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామం మరియు నెక్కల్లు గ్రామాలలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా సుపరిపాలనలో -తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నారు తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వం అని పేదల ప్రభుత్వం అని అన్నారు ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో కూటమి చేపట్టిన సంక్షేమము, అభివృద్ధి గురించి ప్రజలను అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు రారున్న రోజుల్లో మరింత అభివృద్ధి కూటమి ప్రభుత్వం అందించబోతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న గ్రామ మండల జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎరువులు దుకాణాలు, ట్రాన్స్ పోర్ట్ ఏజెన్సీలను తనిఖీ చేసిన అధికారులు



**నమస్తే హైదరాబాద్ :** విజిలెన్స్ , వ్యవసాయ శాఖ అధికారులు అకస్మాత్తుగా పట్టణం లోని ఎరువుల దుకాణాలు, ట్రాన్స్ పోర్ట్ లను తనిఖీ చేసి అనుమతి పత్రాలు లేని వివిధ రకాల పురుగు మందులను అమ్మకాలు నిలిపివేయాలని ఏవో అబ్దుల్ రహీం ఆదేశించారు. వీటి విలువ రూ 32 లక్షలు ఉంటుందని తెలిపారు. తనిఖీలలో వినుకొండ ఏడిఏరవి కుమార్, విజిలెన్స్ సీఐ రాఘవ రావు, ఏ డి ఏ నరసోజీ పాల్గొన్నారు.

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఘనంగా సన్మానించిన.. డాక్టర్ ఆకుపాటి వెంకటేష్

**నమస్తే హైదరాబాద్ :** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పామూరుకు విచ్చేసిన ప్రకాశం జిల్లా ఇంచార్జ్ మంత్రి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ని పామూరు పట్టణ రెండవ ఎంపీటీసీ , ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్, అతని మిత్రబృందం భారీ గజమాలతో సత్కరించి, వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ఆకుపాటి మిత్ర బృందం, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే శ్రావణ్






**నమస్తే హైదరాబాద్ :** గుంటూరు జెకెసి కాలేజీ రోడ్ లోని తాడికొండ నియోజకవర్గ పార్టీ కార్యాలయం లో ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన 60లక్షల 32వేల 786రూపాయల చెక్కులను లబ్దిదారులకు, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తన చేతుల మీదగా అందించారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బాధితులు తదితరులు పాల్గొన్నారు

## పేదలను ధనవంతులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం

### - కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** నిరు పేదలను ధనవంతులను చేయడమే ప్రభుత్వ ధ్యేయమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. గురువారం కావలి పట్టణం కచ్చేరిమిట్ట లోని మీకోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోని బ్లెస్డ్ హెూమ్ మొదటి వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు సంస్థ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. చిన్నారులు ప్రదర్శించిన నాటకం ఎమ్మెల్యేను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ పేద ప్రజలకు ఎంతగానో సహాయ సహకారాలు అందిస్తుందని కొనియాడారు. కావలి నియోజకవర్గంలోని 9700 మంది పేదలను ఆర్ధికంగా బాగా స్థిరపడిన పలువురు దత్తత తీసుకొని వారికి సహకారం అందిస్తూ బంగారు కుటుంబాలుగా మార్చే బృహత్తరా కార్యక్రమం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పేదలకు తన సంస్థ ద్వారా పలు విధాలుగా సహాయం అందజేస్తున్న సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రాయపాటి దిలీప్ కుమార్ ను అభినందించారు. సంస్థ ఆధ్వర్యంలో ముందు ముందు మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దిలీప్ కుమార్ రాయపాటి, కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు



గుత్తికొండ కిషోర్ బాబు ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, పోట్లూరి శ్రీనివాసులు, తిరివీధి ప్రసాద్, సంస్థ ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు- కార్యక్రమం

### ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

**నమస్తే హైదరాబాద్ :**,సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పట్టణం ముసునూరులోని 15, 16 వార్డుల లోని 121వ బూత్ లో గురువారం పర్యటించారు. వార్డులోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వివరాలను మై టీడీపీ యాప్‌లో అప్ లోడ్ చేసి వారితో సెల్ఫీ దిగారు. కరపత్రాలు అందచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేయబోయే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారని, సత్వరం సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో మంత్రి నారా లోకేష్ సూచనలతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో సామాన్య కార్యకర్త నుండి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరూ ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని, సమస్యల సత్వర పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని, అందుకే ఇది మంచి ప్రభుత్వమని, ప్రజల ప్రభుత్వం అని అన్నారు. ప్రజలకు ఏం కావాలో వారి ఆలోచనలకు తగ్గట్టుగా పనులు చేయడం జరుగుతోందన్నారు. అర్హులకు సమయానికి ఎన్టీఆర్ భరోసా అందుతోందని, ఇటీవల విద్యార్థులకు తల్లికి వందనం డబ్బులు అందాయని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ ప్రారంభం కాబోతోందన్నారు. వీటితో పాటు



మరిన్ని సంక్షేమ పథకాలు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జి తిరివీధి ప్రసాద్, యూనిట్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, కేఎస్ఎస్ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధి పనులకు భూమి..విప్ కంచర్ల శ్రీకాంత్



**నమస్తే హైదరాబాద్ :**ుప్పం నియోజకవర్గ యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కుప్పం మునిసిపాలిటీ పరిధిలో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను మరింత అభివృద్ధి చేసేందుకు రూ. 22 కోట్లతో అభివృద్ధి కార్యక్రమానికి భూమి పూజ చేసి, కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్ గురువారం ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, యువ క్రీడాకారులతో కలిసి పాల్గొన్నారు. కుప్పం ప్రజలను తన బిడ్డల్లా భావించి అనునిత్యం కుప్పం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో కలిసి కుప్పం అభివృద్ధిలో భాగస్వాములు కావడం మా పూర్వజన్మ సుకృతమని అన్నారు. కుప్పం 2024 ముందు 24 తరువాత ఐదేళ్లలో అభివృద్ధి చేసి అభివృద్ధిలో కుప్పాన్ని ఆదర్శంగా నిలిపేందుకు సీఎం గారు శ్రమిస్తున్నారు. ఆయన కృషిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఆయనకు మనము చేసే మేలు ఇంతకంటే ఏముంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# 14 రోజులు కష్టపడ్డా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్






**నమస్తే హైదరాబాద్ :** కూటమి ప్రభుత్వం అట్టహాసంగా మొదలుపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ రాష్ట్ర తెదేపా సీనియర్ నాయకులు వెన్న సాంబశివరెడ్డి తో కలిసి 14 రోజులు పెదకూరపాడు నియోజకవర్గంలో రాత్రి అనగా పగలనక కష్టపడి గ్రామాల అంతా తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు గురువారం పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ అచ్చంపేట మండల కేంద్రంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలు చేయనున్న కార్యక్రమాలను ప్రజలకు స్పష్టంగా చెప్పారు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సంవత్సరకాలంలో నియోజకవర్గంలో 85 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని చెప్పకు వచ్చారు వైసీపీ పాలనలో నిర్లక్ష్యానికి గురైన రోడ్లను కొత్తగా ఏసేమన్నారు ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, చిగురుపాడు సర్పంచ్ టిడిపి నాయకులు గంధం కోటేశ్వరరావు, నల్ల మేకల వెంకటేశ్వర్లు, బత్తుల శ్రీనివాసరావు, బుచ్చిబాబు, కూటమి కార్యకర్తలు నాయకులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు



## కృష్ణా, గంగమ్మ తల్లికి సారె సమర్పణ

**నమస్తే హైదరాబాద్ :** సారె సమర్పించిన తెదేపా సాంస్కృతి విభాగం సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు, శివగణేష్ టెంట్ హౌస్ నిర్వాహకులు కొండ్రు హనుమంతరావు సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో రైతు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పల్నాడు జిల్లా సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ సాంస్కృతి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు, శివ గణేష్ టెంట్ హౌస్ నిర్వాహకులు కొండ్రు నుమంతరావు, పలువురు కృష్ణా, గంగమ్మ తల్లికి సారె సమర్పించారు. శాంతి ఆశ్రమ ట్రస్ట్ నిర్వాహకులు హిమాలయ గురుదేవుల ఆశీస్సులతో గురువారం అమరావతి వెళ్లారు. అమరేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమరేశ్వరుని ఆశీస్సులతో నదిలో కృష్ణా, గంగమ్మ తల్లికి సారె సమర్పించారు. ఆయన వెంటా కనుమూరి రామారావు, గండూరి శ్రీనివాసరావు, రాఘువ, పొన్నెకంటి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా తరగతులకు శుభారంభం

### పూజా కార్యక్రమాలతో మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభం



**నమస్తే హైదరాబాద్ :** ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా మొదటి సంవత్సరం తరగతులు పూజా కార్యక్రమాల నడుమ ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో కారస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్, ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డా. చదలవాడ రవికుమార్, డిప్లొమా ప్రిన్సిపాల్ వరపర్ల హరి బాబు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలను తెలియ జేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, “డిప్లొమా విద్యతో విద్యార్థులు తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో నైపుణ్యాలను కలిగి ఉద్యోగ అవకాశాలను పొందగలుగుతారనీ చెప్పారు. ప్రాక్టికల్ నైపుణ్యాలకు మా కళాశాలలో అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పరిశ్రమలతో అనుబంధంతో విద్యార్థులకు ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పిస్తున్నాం” అని తెలిపారు. ఈ ఏడాది 100 శాతం అడ్మిషన్లతో మా కళాశాలను విశ్వసించి తమ పిల్లలను అప్పగించిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలిపారు.డా. చదలవాడ రవికుమార్ మాట్లాడుతూ, “ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల నాణ్యమైన బోధనతో విద్యార్థులను పరిశ్రమలకు తగినవారిగా తీర్చిదిద్దుతోంది. కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, టెక్నికల్ శిక్షణతో విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తున్నాం” అని పేర్కొన్నారు.వరపర్ల హరి బాబు మాట్లాడుతూ, “డిప్లొమా అనేది కేవలం సాధారణ కోర్సు కాదు. జీవితానికి దారి చూపించే శిక్షణా మార్గం. విద్యార్థులు ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలి” అని సూచించారు.ఈ కార్యక్రమంకు అకాడెమిక్ ఇన్‌ఛార్జ్ షేక్ నాగుల మీరావలి, ఏవో దాసరి కొండల రావు, విభాగాధిపతులైన డా. కె. పావని, డా. షేక్ సురియా, డా. కె. సుబ్బా రెడ్డి, డా. గద్దె సురేష్, డా. కె. సింగయ్య, డా. రాఘవ శర్మ, డా. మీరా షరీఫ్ షేక్, డా. మోహన రావు, మాలకొండ రాయుడు బోధన, బోధనేతర సిబ్బంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అందరికి భోజన విందు ఏర్పాటు చేశారు.

## కూటమి విద్యార్థులకు ఇచ్చిన యూనిఫామ్ అదుర్స్



**నమస్తే హైదరాబాద్ :** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇచ్చిన యూనిఫామ్ చూడచక్కగా ఉన్నదని పెదకూరపాడు జడ్పీ హైస్కూల్ ఎస్ఎంసి చైర్మన్ హిదయతుల్లా అన్నారు గురువారం హిదయతుల్లా స్కూల్ ఆవరణలో అవుట్ బెల్ సమయంలో పిల్లలతో కలిసి రాగి జావా తాగారు విద్యార్థులకు మంచి భోజనం అందించాలని తెలిపారు విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగారు

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

### కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ శ్రీనివాసరావు



**నమస్తే హైదరాబాద్ :** విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు అని కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు యువత దూరం ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాలు వాడకంతో జీవితాలు నాశనమై భవిష్యత్తు లేకుండా పోతుందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యతోపాటు మంచి ఆరోగ్యం కోసం నిత్యం యోగా, వ్యాయామం చేయాలన్నారు. మండలంలో డ్రగ్స్ సరఫరా చేసిన, వాడిన వారిపై చట్టపరమైన తీసుకోబడును అన్నారు.

## డి వై ఎఫ్ ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర ను జయప్రదం చేయండి



**నమస్తే హైదరాబాద్ :**. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి బెట్టింగ్ మరియు లోన్ యాప్ లను అరికట్టాలని జులై 24 నకరేకల్ లో ప్రారంభమై ఆగస్టు 02 న మిర్యాలగూడ వరకు జరిగే సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పిలుపునిచ్చారు గురువారం దొడ్డి కోమరయ్య భవన్ లో సైకిల్ యాత్ర సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివైఎఫ్ఐ యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ దేశంలోనే అతిపెద్ద యువజన సంఘం ఉందన్నారు. అట్లాంటి డివైఎఫ్ఐ నేడు యువతను పట్టిపీడిస్తు బానిసలు చేస్తున్న గంజాయి డ్రగ్స్ మరియు ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను అరికట్టి యువతను చైతన్యం చేయడానికి సైకిల్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు . దేశంలో యువత నేడు పలు రకాల వ్యసనాలకు బానిసలు అవుతు సంఘ విద్రోహ శక్తులుగా మారుతున్నారని అన్నారు. యువతలో మార్పు తీసుకురావడం కోసం ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు వడ్డ గాని మహేష్, కట్ట లింగస్వామి నాయకులు బి లింగరాజు, అలివేలు, ఎన్ నాగయ్య, జి మహేష్, ఎం కిరణ్, వై యాదగిరి, జి రవి, వినోద్ తదితరులు పాల్గొన్నారు

## ఆల్ సలాం కార్ వీలర్ అలైన్మెంట్ ఫోమ్ వాటర్ వాష్ సర్వీస్ ప్రారంభం..ఇంటూరి నాగేశ్వరరావు

**నమస్తే హైదరాబాద్ :** ,పట్టణంలోని ఓవీ రోడ్ లో నూతనంగా నిర్మించిన ఆల్ సలాం కార్ వీలర్ ఫోమ్ వాటర్ సర్వీసింగ్ సెంటర్ నిర్వాహకులు సయ్యద్ జాకీర్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు గురువారం ఉదయం ప్రారంభించారు. ముందుగా సర్వీసింగ్ సెంటర్ ఓపెనింగ్ విచ్చేసిన ఆయన కు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన సర్వీస్ అందించాలని సూచించారు. మీరు ప్రారంభించిన ఈ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, తలతోటి మస్తాన్, రూబీ ,తదితర నాయకులు పాల్గొన్నారు.



## ముప్పాళ్ళలో సుపరిపాలనలో తొలి అడుగు

### రాష్ట్ర మారి టైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

**నమస్తే హైదరాబాద్ :** పొన్నలూరు మండలంలోని ముప్పాళ్ళ గ్రామం నందు నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగుకార్యక్రమ%శీ% కు పాల్గొన్న రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య గురువారం హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ పథకాలైన తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం పథకం సకాలంలో అందుతున్నాయా లేదా అని ఆరా తీసి వారి సమస్యలు అడిగి తెలుసుకోన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు

**నమస్తే హైదరాబాద్ :** ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక్క ఏడాదిలోనే ఇప్పటివరకు నియోజకవర్గంలో 315 మందికి రూ 3. కోట్ల రూపాయల మేర సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అంద జేశామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని పామూరు రోడ్ లో తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భాగంగా30 మందికి .30 లక్షల పైచిలుకు సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులను ఆయన అందజేశారు.తమ ప్రభుత్వం సంక్షేమం ,సుపరిపాలన, సామరస్యం అనే సూత్రాలు ప్రాతిపదికపై పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో పలువురు పాల్గొన్నారు.

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ని కలిసిన.. డాక్టర్ గద్దె ఏడుకొండలు



**నమస్తే హైదరాబాద్ :** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పామూరుకు విచ్చేసిన ప్రకాశం జిల్లా ఇంచార్జ్ మంత్రి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ని ప్రకాశం జిల్లా ఆయుర్వేదిక్ డ్రగ్ ఇన్స్పెక్టర్, గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ గద్దె ఏడుకొండలు మర్యాదపూర్వకంగా కలిశారు.

# సినిమా



## ఆ సమస్యతో మూడేళ్లు నరకం అనుభవించాడు..

కోట శ్రీనివాసరావు, బాబూ మోహన్లది సిల్వర్ స్క్రీన్ పై సక్సెస్ ఫుల్ కాంబినేషన్. ఎన్నో సూపర్ హిట్ సినిమాలు వీరి కాంబోలో వచ్చాయి. రీల్ లైఫ్ లోనే కాదు రియల్ లైఫ్ లోనూ కోట, బాబూమోహన్ ల మధ్య మంచి అనుబంధం ఉంది. వీరిద్దరు కలిసి ఎన్నో ఇంటర్వ్యూలు కూడా ఇచ్చారు. తరచూ వీరు ఒకరిపై ఒకరు అభిమానాన్ని చాటుకుంటారు. అందుకే కోట శ్రీనివాసరావు ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయిన నిజాన్ని బాబూ మోహన్ ఇంకా నమ్మలేకపోతున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన ఆయన కోటతో తనకున్న అనుబంధాన్ని మరోసారి గుర్తు చేసుకుని ఎమోషనల్ అయ్యారు. ' మా ప్రయాణం ఎలా మొదలైందంటే.. బొబ్బిలి రాజా మూవీతో మా కాంబినేషన్ మొదలైంది. మామగారు చిత్రంతో బాగా ఫ్రెండ్సయ్యాం. సెట్‌లో నాకు గోరుముద్దలు తినిపించేవాడుమేం ఇద్దరం ఆర్టిస్టులమే అయినా మాకు తెలియకుండానే అన్నదమ్ములమైపోయాం. ఏరా, ఎక్కడున్నావ్? వారమైంది, ఒకసారి ఇంటికి రారా అని సరదాగా పిలిచేవారు. కానీ ఇప్పుడా బంధం తెగిపోయింది. పాపం, కోటన్న చివరి రోజుల్లో కాలి నొప్పితో బాగా ఇబ్బంది పడ్డాడు. బాత్రూమ్‌లో కాలి జారి కింద పడడం, గాయం ఉన్న కాలికే మళ్లీ దెబ్బ తగలడంతో తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. కనీసం నడవలేక కూర్చోలేక, నిలబడలేక నరకయాతన అనుభవించాడు. మూడేళ్ల నుంచి అదే గోస' అయితే ఒక విషయంలో మాత్రం భగవంతుడికి కృతజ్ఞతలు చెబుతున్నాను. పూర్తిగా మంచానపడి, సపర్యలు ఎంతకాలం చేయాలని ఇంట్లోవాళ్లే అసహ్యించుకునే స్థాయికి భగవంతుడు కోటన్నను తీసుకెళ్లనివ్వలేదు. ఆయన నిద్రలోనే ప్రశాంతంగా కన్నుమూశాడు. అలాంటి చావే నాకూ ఇవ్వమని ఆ దేవుడికి చెప్పమని కోటన్నను వేడుకుంటున్నాను'

చనిపోవడానికి ఒక రోజు ముందు..

'అన్న చనిపోవడానికి ఒకరోజు ముందే ఫోన్ చేసి మాట్లాడాను. అప్పుడు షూటింగ్ ఉండడంతో మళ్లీ చేస్తానని కాసేపాగి కాల్ చేశా. అప్పుడు అన్న నిద్రపోయాడని చెప్పారు. సరే, మళ్లీ నిద్రలేచాక ఫోన్ చేయమన్నాను. కానీ ఆ తర్వాతి రోజు తెల్లవారుజామున 5 గంటలకు కోటన్న చనిపోయారని ఫోన్ వచ్చింది. అంతే నాకు కన్నీళ్లు ఆగలేదు' అని ఎమోషనల్ అయ్యారు బాబూ మోహన్





## ప్రతిరోజూ ఉదయాన్నే ఈ టీ తాగితే రక్తపోటు తగ్గి గుండెకి చాలా మంచిదట..!

లెమన్ గ్రాస్ ఒక సూపర్ హెర్బ్. యాంటీఆక్సిడెంట్స్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు సమృద్ధిగా ఉన్న లెమన్ గ్రాస్ తో చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దీనిని ఉదయమే టీ గా తీసుకోవటం వల్ల ఈజీగా బరువు తగ్గడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. లెమన్ గ్రాస్ టీ తాగడం వల్ల గట్ లో మంచి బ్యాక్టీరియా పరిమాణం పెరుగుతుంది. ఇది జీవక్రియను పెంచుతుంది. ఈ ఫ్యాట్ బర్నింగ్ టీ ని రోజుకు రెండుసార్లు తీసుకోవడం వల్ల పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు కరిగిపోతుంది. ఉబ్బరం, మలబద్ధకం, గ్యాస్ ను నివారిస్తుంది. ప్రతిరోజూ ఒక కప్పు లెమన్ గ్రాస్ టీ తాగడం వల్ల ఎసిడిటీ, గ్యాస్ట్రిక్ అల్సర్ల నుండి ఉపశమనం లభిస్తుంది. అలాగే, ప్రేగు కదలిక సాఫీగా ఉంటుంది. ఇది గట్ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. ఉదయమే కొంచెం లెమన్ గ్రాస్ టీ తీసుకోవడం వల్ల సీజనల్ ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. యాంటీఆక్సిడెంట్స్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు సమృద్ధిగా ఉన్న లెమన్ గ్రాస్ టీ శరీరంపై ఫ్రీ రాడికల్స్ ప్రభావాలను తగ్గిస్తుంది. సీజనల్ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీన్ని ఉదయాన్నే పరగడుపున తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుంది. కీళ్ల నొప్పులు తగ్గుతాయి. లెమన్ గ్రాస్ టీ లో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇది కీళ్లలో వాపు, నొప్పి తగ్గిస్తుంది. ఇందులో ఉండే ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ సమ్మేళనాలు మంట నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

లెమన్ గ్రాస్ టీ మిమ్మల్ని రిలాక్స్ చేస్తుంది. ఉదయాన్నే లెమన్ గ్రాస్ టీ తీసుకుంటే రోజంతా యాక్టివ్ గా ఉండవచ్చు. ఇది టెన్షన్లను తగ్గించి, మెదడును రిలాక్స్ చేస్తుంది. ఇది తలనొప్పి సమస్యను పరిష్కరిస్తుంది. అలాగే నిద్రలేమిని దూరం చేస్తుంది. ఇక, లెమన్ గ్రాస్ టీ తయారీ కోసం ఒక గిన్నెలో ఒక కప్పు నీటిని వేడి చేయాలి.. ఇప్పుడు లెమన్ గ్రాస్ ఆకులు వేసి కాసేపు మరగనివ్వాలి. టీ రెడీ అయ్యాక వడకట్టాలి. రుచి కోసం కొంత తేనెను యాడ్ చేసుకోవచ్చు. దీన్ని రోజూ రెండుసార్లు తీసుకోవడం వల్ల శరీరానికి యాంటీ ఆక్సిడెంట్లు అందుతాయి.



## చామదుంపలతో ప్రయోజనాలు తెలిస్తే అసలు వదిలిపెట్టరు..గుండె జబ్బులకు శ్రీరామ రక్ష..!

చామదుంపను చాలామంది తినడానికి ఇష్టపడరు. కానీ దాని వల్ల ఎన్ని లాభాలో తెలిస్తే అస్సలు విడిచిపెట్టరని అంటున్నారు పోషకాహార నిపుణులు. ఈ దుంపలో రెసిస్టెంట్ స్టార్చ్ అధికంగా ఉంటుంది. దీన్ని తినడం వల్ల మధుమేహులకు చాలా మేలు జరుగుత్నుంది. ఇన్సులిన్ స్థాయిలను బాగా నియంత్రిస్తుంది. దీనిలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం, విటమిన్, ఇ విటమిన్, మెగ్నిషియం నిండి ఉంటుంది. ఈ పోషకాలను కలిగి ఉన్న చామ దుంపను తరచూ తినడం వల్ల అనేక రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అలాగే మధుమేహం కంట్రోల్ లో ఉంటుంది. అలాగే బరువు తగ్గేందుకూ ఇది ఉపయోగపడుతుంది. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. అంతేకాకుండా రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి ఉపయోగపడుతాయి.

అధిక బరువు ఉన్న వారు తరచూ చామదుంపని తినడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు. ఇది తిన్నాక ఎక్కువ సేపు ఆకలి వేయకుండా ఉంటుంది. దీంతో అతిగా తినకుండా ఉంటారు. ఫలితంగా బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. వెజిటేరియన్లకు ఈ దుంప వరమనే చెప్పాలి. యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. కంటిచూపు మెరుగు పరుస్తుంది. కంటి కణాల క్షీణతను తగ్గిస్తుంది. రూట్ వెజిటబుల్ అయిన చామదుంపలో ఎన్నో పోషకాలు ఉన్నాయి. దీనిలో రెసిస్టెంట్ స్టార్చ్ అధికంగా ఉంటుంది. వీటిని తీసుకోవటం వల్ల మధుమేహులకు చాలా మేలు చేస్తుంది.

చామదుంపలలో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. వీటిని తీసుకోవటం వల్ల ఇన్సులిన్ విడుదల నియంత్రణలో ఉంటుంది. ఫలితంగా మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. చామదుంపులు ఎనిమియా సమస్యతో బాధ పడే వాళ్ళకి బాగా ఉపయోగపడుతుంది. రక్తం స్థాయిలో పెరుగుతాయి. చామ దుంపలో పోటాషియం అధికంగా ఉంటుంది. వీటిని క్రమంగా తీసుకోవటం వల్ల గుండె ఆరోగ్యానికి లాభం చేకూరుతుంది. చామదంపు మూలాల్లో డయోస్జెనిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది కొత్త చర్మ కణాల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది, యాంటీ ఏజింగ్ ఏజెంట్‌గా పని చేయడం ద్వారా చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.

## ఇంగ్లాండ్‌తో కీలక పోరు.. టీమిండియాకు గుడ్ న్యూస్.. జట్టులోకి..



భారత్ %-% ఇంగ్లాండ్ నాల్గవ టెస్ట్ ఈ నెల 23నుంచి ప్రారంభం కానుంది. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. మూడో టెస్టులో ఓడిపోయిన టీమిండియా ఈ మ్యాచ్‌లో గెలవాలనే పట్టుదలతో ఉంది. ఇప్పటివరకు రెండు జట్ల మధ్య మూడు టెస్ట్ మ్యాచ్‌లు జరిగాయి. ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో ఉంది. అందువల్ల, సిరీస్ ఆశలు సజీవంగా ఉండాలంటే మాంచెస్టర్ టెస్ట్ గెలవడం భారత్‌కు చాలా ముఖ్యం. దీంతో భారత్ గెలుపు వ్యూహాలను రచిస్తోంది. ఈ కీలకమైన మ్యాచ్‌కు స్టార్ బౌలర్ బుమ్రా అందుబాటులో ఉంటాడా..? లేదా అనే సందేహాలు నెలకొన్నాయి. దీనికి సంబంధించి ఓ కీలక అప్ డేట్ వచ్చింది. జస్ప్రీత్ బుమ్రా మాంచెస్టర్ టెస్ట్‌లో ఆడతారని తెలుస్తోంది. ఈ సిరీస్‌కు బుమ్రాను ఎంపిక చేసేటప్పుడే.. అతడు మూడు టెస్టులకు మాత్రమే అందుబాటులో ఉంటాడని బీసీసీఐ తెలిపింది. భవిష్యత్తు మ్యాచులను దృష్టిలో ఉంచుకుని అతడికి రెస్ట్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ఫస్ట్ మ్యాచ్ ఆడిన బుమ్రా రెండో మ్యాచుకు రెస్ట్ తీసుకున్నాడు. మళ్లీ మూడో మ్యాచ్ ఆడిన బుమ్రా.. నాలుగో మ్యాచుకు రెస్ట్ తీసుకోవాలి. కానీ ఈ మ్యాచ్ కీలకం కావడంతో అతడు ఆడతారని సమాచారం. ఈ టెస్టుకు ఇంకా వారం రోజుల టైమ్ ఉండడంతో బుమ్రాను రంగంలోకి దించాలని బీసీసీఐ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ టెస్ట్ మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉండటం బౌలింగ్ విభాగం మరింత బలంగా మారుతుంది. ఈ సిరీస్‌లో టీమిండియా తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో బుమ్రా రెండవ స్థానంలో ఉన్నాడు. అతను రెండు టెస్టులలో 12 వికెట్లు పడగొట్టాడు. మొదటి స్థానంలో ఉన్న సిరాజ్ మూడు టెస్ట్ మ్యాచ్‌లలో 13 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్‌లో ఇప్పటివరకు 11 మ్యాచ్‌ల్లో జస్ప్రీత్ బుమ్రా 24.97 సగటుతో 49 వికెట్లు పడగొట్టాడు. ఇందులో, అతను నాలుగు సార్లు ఐదు వికెట్లు కూడా పడగొట్టాడు. ఇప్పుడు మాంచెస్టర్ టెస్ట్‌లో భారత్ గెలవడంతో బుమ్రా కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..